01ATP22.qxd:01ATP22.qxd 25/07/26 10:54 PM Page 1

అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్

ఏసీబీ వలలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్

- 25 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వైనం -మరో ఐదు రోజుల్లో పదవీ విరమణ

అనంతపురం క్రైమ్ జూలై 24 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా దేవదాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. దేవాదాయక శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేస్తున్న మల్లికార్జున ప్రసాద్ ను లంచం తీసుకుంటున్న సమయంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ పుట్లూరు మండలములోని రామలింగే పల్లిలో గుడి నిర్మాణం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ రూ.10 లక్షలు మంజూరు చేసింది. అందులో 2 లక్షల రూపాయలు మంజూరు కోసం అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ 25 వేలు లంచం అడిగారన్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి నుంచి 25 వేలు లంచం తీసుకుంటుండగా రైడ్ హ్యాండెడ్ పట్టుకున్నమన్నారు. అయితే అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ ఈ నెల 31 రిటైర్డ్ అవుతున్నట్లు సమాచారం ఉందన్నారు. మల్లికార్జున ప్రసాద్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు నిందితున్ని కర్నూలు ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నట్లు వివరించారు. ఈ దాడుల్లో లో ఏసీబీ డిఎస్పీ ప్రసాద్ రెడ్డి, సిఐ హమీద్ ఖాన్. సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ డిఎస్పీ ప్రసాద్

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 25 జూలై 2026 పేజీలు : 04

జిల్లాలో పండుగలా మెగా పీటీఎం

-హాజరైన మంత్రి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు - ఇన్ ఛార్జ్ డీఈఓ ఆధ్వర్యంలో విజయవంతం

గార్లదిన్నె జెడ్పిహెచ్ఎస్ లో హాజరై మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ , శారద నగరపాలక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం తింటున్న ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్, ఇన్ ఛార్జ్ డీఈఓ శ్రీనివాసరావు

అనంతపురం న్యూటౌన్, జూలై 24 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్ 4.0 కార్యక్రమం శుక్రవారం ఒక పండుగలా నిర్వహించారు. మంత్రితోపాటు ఆయా నియోజకవర్గం ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు , టీచర్లు, విద్యార్థులు ,తల్లిదండ్రులు కలిసి సహంపక్తి భోజనం చేశారు.

జిల్లా వ్యాప్తంగా 1,752 ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పీటీఎం 4.0 కార్యక్రమం నిర్వహించారు. 1,69,102 మంది, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు 1,47,525 మంది, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు 22,240 మంది, 1,334 పూర్వవిద్యార్థులు, 767దాతలు, 1,428మంది ప్రజాప్రతినిధులు, ఇతరులు 32,299 మంది హాజరయ్యారు. ప్రతి పాఠశాల గేటువద్ద ఆహ్వానతోరణం ఏర్పాటుచేశారు. విద్యార్థుల విద్యా ప్రగతి, అభ్యాస ఫలితాలు, హాజరు, వ్యక్తిగత అభివృద్ధి తదితర అంశాలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో వన్‌టువన్ పరస్పర చర్చలు నిర్వహించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం మరియు "తల్లికి వందనం" కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు విస్తృతంగా వివరించి, వాటి లక్ష్యాలు,ప్రయోజనాలను తెలియజేసిశారు.

మినిట్ టు మినిట్ కార్యక్రమం :

శుక్రవారంఉదయం 9:00గంటలనుంచి 09:30గంటలవరకు మెగాపీటీఎం ప్రారంభోత్సవం, తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, తదితరులు సీట్లలో కూర్చోవడం ఉంటుంది. ఉదయం 09:30 గంటల నుంచి 10:50 గంటల వరకు వన్ అండ్ వన్ ఇంటరాక్షన్, లీప్ యాప్ గురించి తెలపడం, మిగతా 3 లో...

తల్లే తొలి గురువు

- రాష్ట్రాన్ని నడపడంలో అమ్మలే నాకు ఆదర్శం
- ఉరవకొండలో పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తున్నా
- కరువు ఉన్న ప్రతి ఇంటికి తాగు నీటిని అందిస్తాం

వజ్రకరూరు జూలై 24 ప్రభాతవార్త

తల్లే తొలి గురువు అని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ అన్నారు. మండల కేంద్రంలోని కెవి.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లికివందనం పథకం కింద ఇద్దరున్నా, ముగ్గురున్నా, నలుగురున్నా, ఐదుగురున్నా, ఆరుమంది ఉన్నా... పిల్లలందరికీ డబ్బులు వచ్చాయన్నారు. డబ్బులు పడని వారికి కూడా త్వరలోవస్తాయన్నారు.రాజకీయంగా తాను ఈస్థాయికి వచ్చానుఅంటే తల్లులేకారణం అన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో ఉన్న ప్రతి తల్లి, చెల్లి, అన్న, తమ్ముడు ఆశీర్వదించబట్టే నేను ఈ స్థాయికి వచ్చానన్నారు.. ప్రజలు కష్టాలన్నీ తెలిసిన వాడిని కాబట్టే ప్రతిరోజు కూడా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారి సహకారంతో, ఆలోచనలతో అటు రాష్ట్రంలోనూ, ఇటు ఉరవకొండను అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తూ ఉంటనన్నారు. మొన్న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రాష్ట్రానికి వచ్చారని.. నరసరావుపేటలో ప్రతి నియోజకవర్గంలోనూ ఒక 25వేలమందికి కొత్తగా రుణాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాంమన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగాఅప్పుల్లోకి నెట్టారన్నారు. 10 లక్షల కోట్లు అప్పులు ఇచ్చారు.. ఇప్పుడు నేను అప్పులుచేయాల్సిన పరిస్థితుల్లోకే ప్రభుత్వాన్ని నెట్టిపోయారు.. అప్పుల సంసారాన్ని నడపడానికి నాకు స్ఫూర్తి తల్లేనన్నారు.మంత్రి నారా లోకేష్. విద్యరంగంలో మార్పులు తెస్తున్నరన్నారు. గవర్నమెంట్ స్కూల్లో చదివే పిల్లలు ప్రైవేట్ స్కూళ్ల కన్నా గొప్పగా తయారు చేయాలనేటువంటి దానితో మేము పనిచేస్తున్నమన్నారు. మంత్రి నారా లోకేష్ మనసు పెట్టి ఈరోజు విద్యాశాఖ మీద పనిచేస్తున్నారు.. మంత్రిని నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నా..అయన విద్యా శాఖల్లో సమూలంగా మార్పులు తీసుకొస్తున్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని పాఠశాలలో 87 గదులు తక్కువ ఉన్నాయని వాటిని మంజూరు చేసుకున్నామని నిర్మాణం మొదలు పెట్టేది మాత్రమే మిగిలింది అన్నారు. గదుల నిర్మాణానికి 1214 కోట్ల రూపాయలువిడుదల చేశామన్నారు. అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణానికి 7 కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు. ఎంత దూరంలో ఉన్నా, నా మనసు మాత్రం ఉరవకొండ అభివృద్ధి మీదే ఉంటుందన్నారు. ఎల్.నినో నేపథ్యంలో ఈసారి దేశం మొత్తం కూడా కరువు. ఉందన్నారు. ఏ పేరు పెట్టినా కూడా భయంకరమైన కరువులో తాగునీళ్లు ఎక్కడ నుంచి ఇవ్వాలి అనేటువంటి ఇబ్బందికరమైన పరిస్థితి తలెత్తిందన్నారు.హంద్రీనీవా కాలువలో వేగంగా పనులు చేసి 100 రోజుల్లోనే 6 పంపులు పనిచేసే దగ్గర నుంచి 12 పంపులు పనిచేసే స్థాయికి తీసుకుపోయమన్నారు.. పోయిన ఏడాది బ్రహ్మాండంగా నీళ్లు ఇచ్చాం.. శ్రీశైలం నుంచి ఇక్కడికి నీళ్లు తెచ్చేదానికి కాలువ వెడల్పు చేశాం.. 12 మోటార్లు అంటే పూర్తి స్థాయిలో నీళ్లు తీసుకొచ్చేందుకు ఇప్పుడు సిద్ధం చేశామన్నారు. ఈరోజు సీఎం చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉరవకొండ మీద ప్రత్యేకంగా కరుణ చూపించి, మనకొక సపరేట్ ప్యాకేజీని రూపాయలు 300 కోట్ల పైన శాంక్షన్ చేశారన్నారు. గవర్నమెంట్‌లో ఎన్ని ఇవ్వగలమో అన్ని ఇస్తున్నామని.. డీఎస్సీలో దాదాపు 16,000 ఉద్యోగాలని ఇచ్చి అన్ని స్కూళ్లలో టీచర్లు పెట్టామన్నారు. గత ఐదేండ్లతో పోలిస్తే మనం రెండేళ్లలోనే మిగతా 2 లో...

మెగా పిటీఎం సమావేశంలో పాల్గొన్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి

- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- చిన్నముష్టూరు, పెద్దముష్టూరు గ్రామాల పరిధిలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు భూముల పరిశీలన

చిన్నముష్టూరువద్ద భూమిని పరిశీలిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూలై 24 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఉరవకొండ మిగతా 2 లో...

ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆనందం కోసమే తల్లికివందనం

-విద్యార్థులు అత్యుత్తమ చదువులు చదివి మంచి ప్రయోజకులు అవ్వాలి
-తల్లికి వందనం పథకానికి ప్రజల నుంచి విశేష స్పందన
-ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జూలై 24 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆనందం కోసమే ఈ పథకం ప్రభుత్వం అమలు చేస్తోందని విద్యార్థులు అత్యుత్తమ చదువులు చదివి మంచి ప్రయోజనాలు కావాలని మిగతా 3 లో...

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులతో మెరుగైన ఫలితాలు

- విద్యాశాఖ మంత్రిగా మంచి పరిపాలనాధక్షులుగా ఖ్యాతి పొందుతున్న నారా లోకేష్
- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత - ఆత్మకూరు జడ్పీ పాఠశాలలో ఆహ్లాదకమైన వాతావరణంలో మెగా పీటీఎం 4.0

ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత , పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే పరిటాల సునీతకు విరాళం అందజేస్తున్న దృశ్యం.

ఆత్మకూరు, జూలై 24 ప్రభాతవార్త

ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులను తీసుకురావటం ద్వార విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధిస్తుండటం గర్వకారణ మని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో మెగా పీటీఎం 4.0 కార్యక్రమంలో బాగంగా శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీగా పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీతకు విద్యార్థులు స్వాగతం సుస్వాగతం గీతాలాపనతో ఘనస్వాగతం పలికారు. ఎలా చదువుతున్నారు.. ఉపాధ్యాయుల విద్యాబోధన ఎలావుంది.. పాఠశాలలో సౌకర్యాలపై విద్యార్థుల వద్ద ఆరా తీసిన ఎమ్మెల్యే పరిటాల సునీత మెనూ ప్రకారం రుచికరమైన బోజనాన్ని నాణ్యత గా అందిస్తున్నారా.. తల్లికి వందనం అందరికీ అందిందా.. అంటూ అడిగి తెలుసుకుంటూ విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి బోజనం చేశారు. 1990లో ఇక్కడ ఒక పూరిగుడిసెలో ప్రారంభమైనపాఠశాలలో ఇసుకలో అక్షరాలురాస్తూ చదువు నేర్చుకున్నారని తెలిపారు. ముగ్గురు దాతలు ముందుకొచ్చి 4.50 ఎకరాల స్థాలాన్ని అందించగా గ్రామస్థుల శ్రమదానంతో పాఠశాల రూపుదిద్దుకోగా ఇక్కడ విద్యనభ్యసించిన ఎంతోమంది డాక్టర్లు, ఇంజనీర్లు ఇతరత్ర ఉన్నత స్థాయిలో ఉన్నారని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఒక ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

పాఠశాల అభివృద్ధికి విరాళాలు

జడ్పీ పాఠశాల అభివృద్ధికి ఎన్ఆర్ఐ పాటిబండ్ల ప్రభాకర్ రూ.లక్ష, పి.సిద్దారాంపురంకు చెందిన గుంటూరు రామాంజనేయులు జ్ఞాపకార్థం ఆయన కుమారులు గుంటూరు మంజూనాథ్, పవన్‌కళ్యాణ్ రూ.50 వేలను ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా విరాళాన్ని అందజేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత తన మరిది రామాంజనేయులు పేరుపై రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేయటం గమనార్హం.

గతంలో ఇంట్లో ఒక్కరికే ఇప్పుడు ఎంతమంది ఉన్నప్పటికీ తల్లికి వందనం

గత ప్రభుత్వం విద్యావ్యవస్థను బ్రష్టు పట్టించి పుస్తకాలపై సైతం జగన్‌రెడ్డి తన ఫోటోలను ముద్రించుకున్నారని ఇదేక్రమంలో ఇంట్లో ఒక్కరికే తల్లికి వందనం ఇచ్చేవారని ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం సమూర మార్పులకు శ్రీకారం చుట్టడం ద్వార విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారని ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అందిస్తూ పిల్లల తల్లిదండ్రుల కళ్ళలో సంతోషాన్ని నింపుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌కే దక్కుతుందన్నారు. రాజకీయాల్లో అపార అనుభవాన్ని ఘడించిన మంత్రి లోకేష్ మంచి పరిపాలనాధ్యక్షులుగా ఖ్యాతిని పొందారని తెలియజేశారు. యావత్ జాతి మెచ్చిన రాజకీయ అభ్యుదయవాది నిజాయితీ నిబద్ధతకు మారు పేరుగా నిలుస్తున్న చంద్రబాబునాయుడు రాజకీయాల్లో అలుపెరుగని యోధుడని అభివర్ణిస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా లోకేష్ అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతున్నారని కొనియాడారు. రాప్తాడు నియోజకవర్గంలోనే 39749 మంది విద్యార్థులకు రూ.51.67 కోట్ల తల్లికి వందనం మిగతా 2 లో...

ప్రతి గ్రామానికి మెరుగైన రవాదారి సౌకర్యమే లక్ష్యం

- రూ.3.14 కోట్లతో మల్లికార్జునపల్లి-విట్లంపల్లి-హులికల్లు గ్రామాలకు తారు రవాదారి నిర్మాణానికి భూమిపూజ
- 25 ఏళ్ల గ్రామస్థుల కల నెరవేరుతోంది ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు.

కళ్యాణదుర్గం, జూలై 24 ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులే వెన్నెముక అని, ప్రతి గ్రామానికి మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. కళ్యాణదుర్గం మండలం మల్లికార్జునపల్లి గ్రామ సమీపంలో ప్రధాన రహదారి నుంచి మల్లికార్జునపల్లి, విట్లంపల్లి, హులికల్లు గ్రామాల వరకు రూ.3.14 కోట్ల వ్యయంతో నిర్మించనున్న తారు రహదారి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో ఎన్నో ప్రభుత్వాలు మారినా, పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రాతినిధ్యం వహించినా ఈ మూడు గ్రామాల ప్రజల చిరకాల డిమాండ్ అయిన మిగతా 3 లో...

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆపడం వల్ల నాలుగు ఉమ్మడి జిల్లాలకు అన్యాయం

- కాలవల్లో నీరు పారిస్తున్నారా..ధనం పారిస్తున్నారా..
- 30న జిల్లా రైతుల గళం వినిపిద్దాం - వైసిపి ముఖ్య నేతల పిలుపు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్

అనంతపురం సిటీ, జూలై 24 ప్రభాతవార్త

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపడం వల్ల నాలుగు జిల్లాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్ పేర్కొన్నారు. వైసిపి అనంతపురం జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్, మాజీ ఎమ్మెల్యే, రాప్తాడు సమన్వయ కర్త ప్రకాష్‌రెడ్డి, మడకశిర సమన్వయ కర్త ఈర లక్కప్ప, హిందూపురం వైసిపి నేత వేణు రెడ్డిలు శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ.. రాయలసీమ రైతాంగానికి శాశ్వత సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సశ్యశ్యామలం చేయాలన్న లక్ష్యంతో వైసిపి ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రారంభించారన్నారు. అయితే ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు ధోరణితోపాటు వైఎస్.జగన్‌మోహ న్‌రెడ్డికి పేరు వస్తుందన్న ఆలోచనతో లక్షలాది మంది రైతుల ఆశలపై నీళ్లు చల్లి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పక్కన పెట్టారని విమర్శిం చారు. స్నేహం కోసం, స్వలాభం కోసం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి రాయలసీమ ప్రాజెక్టును తాకట్టు పెట్ట వద్దని ఆమె సూచించారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మూడు బడ్జెట్లలోనూ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వలేదని ఆమె మం డి పడ్డారు. ప్రతి పైసా అమరావతిలోనే పెడుతున్నారని ఆమె విమర్శించారు. అమరావతిలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల కంటే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పనులకు అధిక ధరలు చెల్లిస్తున్నారని అధికంగా వెళ్తున్న ధనం ఎవరి ఖాతాల్లోకి వెళ్తోందని ఆమె ప్రశ్నించారు. రైతులు రాజుగా చూడాలన్న సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి వైసిపి హయాంలో రైతులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అందులో భాగంగానే రైతు భరోసా అందించడం, వేరుశనక్కాయలను మిగతా 2 లో...

ప్రభుత్వ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేయాలన్నదే చంద్రబాబు ఆలోచన

-రిజిస్ట్రేషన్‌శాఖలో పీపీపీ విధానంలో దస్తావేజుల లేఖరులు జీవనోపాధికి భారీ దెబ్బ
-దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్‌కు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ధర్నా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, జూలై 24 ప్రభాతవార్త

ప్రభుత్వ సంస్థలన్నింటినీ ప్రైవేటు పరం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అలోచన అని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం పీపీపీ పద్ధతి ద్వారా రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటు కంపెనీలకు అప్పగించి రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను తీసుకురావాలన్న ఉద్దేశంతో తీసుకొచ్చిన జీవో నంబర్ 396ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉరవకొండలో దస్తావేజు లేఖరులు పెన్‌డౌన్ చేపట్టి స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంవద్ద ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. ఈక్రమంలోనే శుక్రవారం మిగతా 3 లో...

పిల్లల భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తున్న కూటమి ప్రభుత్వం

ఏపీ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు-ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

నల్లమాడ జూలై 24 ప్రభాతవార్త,

రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషితో విద్యా రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ డే 4 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాటు డీఈఓ కిష్టప్ప, విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మౌలిక వసతుల కల్పన, ఆధునిక బోధన, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదువుకునే ప్రతి బిడ్డకు ఆర్థిక భరోసా కల్పిస్తూ తల్లుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయడం ద్వారా విద్యకు ప్రోత్సాహం అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కింద 67,47,190 మంది విద్యార్థుల కోసం రూ.10,120.78 కోట్లు, 42,70,802 మంది తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అమ్మఒడి పథకాన్ని ఒకే బిడ్డకు పరిమితం చేసి, కుటుంబంలోని ఇతర పిల్లల చదువుకు అన్యాయం జరిగిందని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం ప్రతి విద్యార్థి విద్యాభ్యాసానికి అండగా నిలుస్తోందని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై నిరంతరం శ్రద్ధ చూపాలని, పాఠశాలలతో సమన్వయం చేసుకుంటూ వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని మిగతా 3 లో...

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

02ATP24.qxd:02ATP24.qxd 25/07/26 10:58 PM Page 1

నేటి విద్యార్థులు రేపటి పౌరులుగా ఎదగాలి : మండల కన్వీనర్

మండల వ్యాప్తంగా ఘనంగా తల్లిదండ్రుల సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న కన్వీనర్

బ్రహ్మసముద్రం జూలై 24 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఎస్ ఓ మహాలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం 4.0 పాఠశాలలో తల్లిదండ్రులతో కలిసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు జెడ్పీటిసి ప్రభావతమ్మ పలువురు నాయకులు ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం ఘనంగా తల్లికి వందనం ద్వారా అందిన 13 వేల రూపాయల విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపయోగించాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి అధ్యక్షత నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు ప్రసంగిస్తు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు పాఠశాలలో,మరియు తల్లిదండ్రులు ఇంటి వద్ద కలిసి కృషి చేయాలని, పిల్లలను రోజూ బడికి పంపాలని కోరారు. ఈ సందర్భంగా గత 10వ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు అరవింద్, దీక్ష, పావని, తనుశ్రీ ,కీర్తి లకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. 10వ తరగతిలో మొదటి స్థానంలో నిలిచిన కే.అరవింద్‌కు తెలుగు ఉపాధ్యాయులు రవికుమార్ ప్రోత్సాహకంగా రూ.5000 నగదు బహుమతి అందజేశారు. అనంతరం విద్య, హాజరు, క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల టీడీపీ కన్వీనర్ శ్రీరాములు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఎమ్మెల్యే సహకారంతో ఆగస్టులో సైకిళ్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. జడ్పిటిసి సభ్యులు ప్రభావతమ్మ, ఎంఈఓలు ఓబులపతి, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొని ప్రభుత్వ అవకాశాలను వినియోగించుకుని మండల స్థాయిలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సుబ్బరత్న, సీనియర్ ఉపాధ్యాయులు వెంకటనారాయణతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం అందరూ పాల్గొన్నారు.

ప్రైవేటీకరణ అపోహలు నమ్మకండి

: సబ్ రిజిస్ట్రార్ భాగ్యశేఖర్ రెడ్డి

హిందూపురం టౌన్ జూలై 24 ప్రభాతవార్త

హిందూపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలోని ప్రజలు రిజిస్ట్రేషన్ల కొరకు సబ్ రిజిస్ట్రారు సంప్రదించాలని హిందూపురం సబ్ రిజిస్ట్రార్ భాగ్య శేఖర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలని ప్రైవేటీకరణ చేస్తున్నట్లు వస్తున్న అపోహలను నమ్మకండి అని భాగ్య శేఖర్ రెడ్డి అన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రైవేటీకరణ అనేది ఉండదని ఇది అపోహ మాత్రమేనని ప్రజలు ఇలాంటి అపోహలను నమ్మకుండా రిజిస్ట్రేషన్ ల కొరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శిస్తే రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పార దర్శకంగా, వేగవంతంగా నిర్వహించి ప్రజలకు సేవలు అందిస్తామని అన్నా రాయన. దస్తావేజు లేఖరులకు ఉపాధి అవకాశాలు యథావిధిగా ఉంటాయని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. పాస్పోర్ట్ సేవా కేంద్రాల తరహాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని అన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న వీరయ్య

హిందూపురం టౌన్ జూలై 24 ప్రభాతవార్త

విద్యతోనే అభివృద్ధి సాధ్యమని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిఎ వీరయ్య అన్నారు. శుక్రవారం హిందూపురం పట్టణంలోని మేలాపురం జడ్పీహెచ్ పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరయ్య, ఎంఈఓ గంగప్ప, ఎంఈఓ 2 ప్రకాష్, మున్సిపల్ మాజీ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో బాగా రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రపంచంలో విద్యకు మించినది మరొకటి లేదని విద్యతో అన్ని సాధ్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాల ప్రోత్సాహం అందిస్తోందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నది చదువులు చదవాలని అన్నారు.

ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి ఎంపీడీవో

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

బ్రహ్మసముద్రం జూలై 24 ప్రభాతవార్త

మండలంలోని S కోనాపురం ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం 4.0 కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను ఉన్నత స్థాయికి చేరేలా తీర్చిదిద్దాలని ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లికి వందనం ద్వారా ప్రతి సంవత్సరం కుటుంబంలో ఎంత మంది ఉన్నా 15000 చొప్పున విద్యార్థులకు అందిస్తుందని తల్లికి వందనం డబ్బులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులను ఉన్నత స్థాయి చదువులకు చేరేలా చూడాలని అన్నారు అనంతరం తాజా మాజీ సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున. జడ్పిటిసి ప్రభావతమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థికి తల్లికి వందనం డబ్బులు జమ అయ్యాయని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని మీ పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు అనంతరం కన్వీనర్ పాల బండ్ల శ్రీరాముల తో కలిసి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ నాయకులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీసీల పట్ల కూటమి ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఎండగడదాం

- వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

బీసీ సెల్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, జూలై 24 ప్రభాతవార్త

బీసీల పట్ల కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న నిరంకుశ, అణచివేత ధోరణికు వ్యతిరేకంగా బీసీలందరూ ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పీఏసీ సభ్యులు వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ ముఖ్య నాయకుల సమావేశంలో బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు డిష్ సురేష్ అధ్యక్షతన జరుగగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటినుండి కూటమి ప్రభుత్వం బీసీల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తోందని బీసీలకు చెందిన ప్రైవేటు ఆస్తులను కూడా దౌర్జన్యంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తోందని ఇందుకు నిదర్శనమే కురుబ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ కౌడిగి గోవిందు అల్లుడికి చెందిన జనార్ధనపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 141లోని 21.5 ఎకరాల భూమిలో టీడీపీ నాయకులు చేస్తున్న దౌర్జన్యమన్నారు. ఇలాంటి దౌర్జన్యాలను ఇక సహించకుండా తీవ్రంగా ప్రతిఘటించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. టీడీపీ దౌర్జన్యాలను వ్యతిరేఖంగా 30న ఉరవకొండలో జరిగే మహాధర్నాకు బీసీలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సి.పి.వీరన్న, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కె.దేవేంద్ర, జిల్లా కార్యదర్శి కౌడికి గోవిందు, పట్టణ అధ్యక్షులు ఈడిగ ప్రసాద్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, పార్టీ విడపనకల్లు కన్వీనర్ కె.రమేష్, బీసీసెల్ పట్టణ అధ్యక్షులు జోగి హనుమంతు, రూరల్ మండల అధ్యక్షులు కె.ధనుంజయ, విడపనకల్లు మండల అధ్యక్షులు బద్రి, నాయకులు రామ్మోహన్, రాకెట్ల బాబు, వడ్డే గంగాధర, నరేష్, నాగేంద్ర, జోగి వెంకటేష్, వడ్డే ఆంజినేయులు, పచ్చి రవి, ముష్టూరు మల్లికార్జున, సి.సురేష్, విజయ్, సందీప్, రమేష్, నాగరాజు, రామకృష్ణ, వన్నూరుసాబ్, వెంకటేష్, మారెన్న, చలపతి, చంద్ర, మాబుసాబ్ తదితరులు పాల్గొన్నారు.

పేద మధ్యతరగతి విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేది ప్రభుత్వ పాఠశాలలు : మండల తెదేపా నాయకులు

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

మెగా పేటీఎం కార్యక్రమానికి భారీగా విద్యార్థుల తల్లిదండ్రులు

రొద్దం జూలై 24 ప్రభాతవార్త

పేటీఎం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న తెదేపా నాయకులు

పేద మధ్య తరగతి విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేది ప్రభుత్వ పాఠశాలాలు అని మెగా పేటియం కార్యక్ర మం ఉద్దేశించి మండల తెదేపా నాయకులు తెలియజేశారు ఈ సందర్భంగా మండల పరిధిలోని పెద్దమం తుడు జడ్పీ హైస్కూల్ ఎం జె బి స్కూల్ కేజీబీవీ స్కూల్ జూనియర్ కాలేజ్ రొద్దం జడ్పీహెచ్ఎస్ స్కూళ్లలో శుక్రవారం మెగా పేటీఎం కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యి ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో తమ పిల్లలకు తల్లికి వందనం పథకం ద్వారా వారి వారి ఖాతాలో డబ్బులు జమవడంతో వారి ఆనందానికి హద్దు లేకుండా పోయింది ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం మండల తెదేపా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు భోదన తో పాటు తల్లిదండ్రులను పెద్దలను ఎలా గౌరవించాలి ఈనాడు సమాజంలో జరుగుతున్నటువంటి అరాచకాలు మాదకద్రవ్యాలు అలవాట్లు నడవడికలను తెలియజేసి వారికి ఉన్నత చదువులను అందించాలని చదువుకునే విద్యార్థులు స్కూటర్ల పై వెళ్లే వారిని పరిశీలిస్తూ స్కూళ్లకు వచ్చే విద్యార్థులకు హెయిర్ స్టైల్ ఒకేలా ఉండేలా ఎప్పటికప్పుడు పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి సమాజానికి ఉపయోగపడేలా వారిని తీర్చిదిద్దాలని ఎప్పుడైతే విద్యార్థులు మంచి చదువును అభ్యసిస్తారో ఆ స్కూలుకు ఆ గ్రామానికి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావడానికి దోహదపడుతుందని తెలియజేయడం జరిగింది. ఎన్ డి ఏ కూటమి ఏర్పడిన తర్వాత చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ఏ లోటు రానివ్వకుండా మంచి నాణ్యమైన భోజనం అందిస్తూ వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువగలం అధినేత లోకేష్ బాబు ధ్యేయం అని కార్యక్రమం అనంతరం తల్లిదండ్రులతో కలిసి నాయకులు ఉపాధ్యాయులు కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు నరహరి చిన్నప్పయ్య వెంకటరామిరెడ్డి చంద్రమౌళి ట్రైలర్ ఆంజనేయులు మారెప్ప యు నరసింహులు వీరాంజనేయులు రామచంద్ర ఏ పవన్ కుమార్ ఉమా శంకర్ మహబూబ్ బాషా వి చంద్రశేఖర్ అక్బర్ కే చంద్రశేఖర్ సిద్దన్న సురేష్ రుద్ర రాము పీఎం శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రేణుక యల్లమ్మ దేవి

శాకాంబరిదేవిగా రేణుక యల్లమ్మ

హిందూపురం జూలై 24 ప్రభాతవార్త

ఆషాడ మాసం శుక్రవారం సందర్భంగా పట్టణంలో ప్రసిద్ధి చెందిన బెంగళూరు రోడ్ లోని శ్రీ రేణుక యల్లమ్మ దేవి శాకాంబరి గా విశేషాలంకరణలో దర్శనమిచ్చారు. వేకువ జామున అర్చకులు సతీష్ స్వామివిశేష అభిషేకాలను నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.

వివేకానంద విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ



భూమి పూజలో పాల్గొన్న నాయకులు

హిందూపురం జూలై 24 ప్రభాతవార్త

భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన యువత కు మార్గదర్శి స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. పట్టణంలోని రైల్వే రోడ్డులో పాత బాలాజీ టాకీస్ సర్కిల్ ప్రాంతంలో ఈ విగ్రహాన్ని నెలకొల్పనున్నారు. పాండురంగ నగర్ లోని వివేకానంద యోగ తెరపి ఆధ్వర్యంలో జరిగిన భూమి పూజలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ, మున్సిపల్ మాజీ చైర్మన్ రమేష్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, ఎస్ ఎస్ అమర్నాథ్, మాజీ కౌన్సిలర్ రఘు, సతీష్ కుమార్, చారు కీర్తి, నిమ్మకాయల రాము, కె కె రవి పాల్గొన్నారు.

విద్యార్థి విద్యాభ్యాసంపై చర్చ ఎక్క

విద్యాభ్యాసం పై చర్చించిచనప్పుడు సమీక్షలు ఎందుకుఓ విద్యార్థి తండ్రి ఆవేద

రొళ్ల జూలై 24 ప్రభాతవార్త

గోవిందరాజు

విద్యా వ్యవస్థలో రాజకీయాలకు చోటు వుండదని సంబంధిత మంత్రి తరచూ చెబుతుంటారు.అయితే ఆయన మాటలకు అర్థాలే వేరు. ప్రతి చోటా రాజకీయ ప్రచారాన్ని ప్రభుత్వం కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇందులో విద్యా సంస్థలు మినహాయింపు కాదు. శుక్రవారం రొళ్ల మండల వ్యాప్తంగా విద్యా సంస్థల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూడా స్థానిక నాయకులు పాల్గొనేలా రాష్ట్ర ప్రభుత్వం దిశానిర్దేశం చేయడం గమనార్హం. ఈ ఆదేశాలను విద్యార్థుల తల్లిదండ్రులు వ్యతిరేకిస్తున్నారు.ఈ సమావేశంలో నాయకుల ఆర్భాటాలే తప్ప విద్యార్థులకు తల్లిదండ్రులకు ఒరిగింది ఏమీ లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. అందుకే విద్యా సంస్థల్లో సాధ్యమైనంత వరకు రాజకీయాలకు చోటు ఇవ్వొద్దనే ఓ విద్యార్థి తండ్రి ఆవేదన వ్యక్తం చేశాడు. అటు ఉపాధ్యాయులు కూడా విద్యార్థి తండ్రిని పట్టించుకోకపోవడంతో తన కుమారుని విద్యాభ్యాసం పై ఎవరిని అడగాలో దిక్కుతోచక సమావేశం నుంచి తిరిగి వచ్చినట్లు పేర్కొన్నారు. ఇదే విషయం పై మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ ను వివరణ కోరగా తన దృష్టికి ఈ విషయం రాలేదని పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థి తండ్రిని విచారించి తగు చర్యలు తీసుకోని మరోసారి ఇలా జరగకుండా చూస్తామన్నారు. మరోవైపు విద్యార్థి అభ్యసన ప్రయాణం కేవలం తరగతి గది పాఠాలకే పరిమితం కాదు. ఇంట్లో వారికి లభించే మద్దతు, ఉపాధ్యాయులు అందించే మార్గదర్శనం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య ఉండే అనుబం ధం ఇవన్నీ కలిసి వారి ఎదుగుదలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తాయి. ఇక్కడే తల్లిదండ్రులుఉపాధ్యాయుల సమావేశం కీలక పాత్ర పోషిస్తుంది. పాఠశాలలో తల్లిదండ్రులుఉపాధ్యాయుల మధ్య జరిగే సంభాషణలు, ప్రతి బిడ్డను కేవలం చదువుకు సంబంధించిన ప్రతిభకు మించి అర్థం చేసుకోవడానికి ఒక అర్థవంతమైన పరిగణించబడతాయి. ఈ సంభాషణలు అపకాశంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పరిశీలనలను పంచుకోవ డానికి, పురోగతిని చర్చించడానికి, మెరుగుపరచవలసిన అంశాల ను గుర్తించడానికి, బిడ్డ యొక్క సంపూర్ణ అభివృద్ధికి కలిసికట్టుగా తోడ్పడటానికి సహాయపడతాయి. కుటుంబాలు, ఉపాధ్యాయుల మధ్య బలమైన సంబంధ ం ఉండటం వల్ల, విద్యార్థులు తరగతి గది లోపల, వెలుపల నిరంతర ప్రోత్సాహం, మార్గదర్శకత్వం, ఆత్మవిశ్వాసాన్ని అవకాశాలు పొందుతారు.

ఉరవకొండ నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి

మొదటిపేజీ తరువాయి.... మండల పరిధిలోని చిన్నముష్టూరు, పెద్దముష్టూరు గ్రామాల పరిధిలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు సంబంధించి అనువైన భూములను శుక్రవారం సాయంత్రం మంత్రి పరిశీలించారు. ఆయా గ్రామాల పరిధిలో ప్రభుత్వ

కంప్యూటర్‌లో భూమి వివరాలను పరిశీలిస్తున్న దృశ్యం

భూమికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

భూములు ఏవేవి ఉన్నాయి వాటి వివరాలను అధికారులతో తెలుసుకొని మ్యాప్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలో పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు అన్నిరకాల చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. 50 నుంచి 100 ఎకరాల భూములు ఎక్కడ అందుబాటులో ఉన్నయని పరిశీలించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.జి.అరుణ, డిప్యూటీ తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్, మండల సర్వేయర్ ఆర్.డి.రత్నాకర్‌బాబు, టీడీపీ నాయకులు శ్రీధర్‌చౌదరి, నెట్టం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆపడం వల్ల నాలుగు ఉమ్మడి జిల్లాలకు అన్యాయం

మొదటిపేజీ తరువాయి.... ఇంటి వద్దకే పంపిణీ చేయడంతోపాటు అనేక సౌలభ్యాలను రైతులకు అందించారన్నారు. అయితే నేటి కూటమి ప్రభుత్వంలో యూరియా అందడం లేదు, ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సు రెన్స్ అందడం లేదు, గిట్టుబాటు ధరలేక పండించిన పంటలను రోడ్డు పైనే పారవేస్తున్నారని మండి పడ్డారు. జిల్లా రైతులకు సాగునీటిని అందిస్తే జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చవచ్చన్నారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుల విషయంలో నిద్రపోతోందా.. నిద్ర నటిస్తోందా అని మండి పడ్డారు. ప్రజా సమస్యలపై స్పందించరని, ప్రజా సమస్యలపై స్పందించే ప్రతిపక్ష నేతల గొంతు మాత్రం నొక్కుతున్నారని మండి పడ్డారు. అదే విధంగా రాయలసీమకు సాగునీటిని అందించాలన్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 40 టీఎంసీలతో హంద్రీనీవా ప్రాజెక్టును ప్రారంభించి తొలి దశలో 80శాతం, 2వ దశలో 60శాతం పనులను పూర్తి చేశారన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు ఆగిన పనులకు అంచనాలను పెంచి దోచుకున్నారని విమర్శించారు. నాడు చంద్రబాబునాయుడు కోసం హంద్రీనీవాలో దోచుకుంటే నేడు బావ మరిది బాలయ్య కోసం మడకశిర బ్రాంచ్ కెనాల్ పేరిట దోచుకుంటున్నారని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులపై ఈ నెల 30న చెన్నేకొత్తపల్లి మండలంలోని న్యామద్దెల వద్ద రైతు నిరసనను తెలియజేసి, రెండు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపడుతామన్నారు. రైతులు పెద్ద ఎత్తున హాజరై తమ గళాన్ని వినిపించారని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

తల్లే తొలి గురువు

మొదటిపేజీ తరువాయి.... వాళ్లకన్నా(వైసిపి) ఎక్కువ సిమెంట్ రోడ్లు వేశాం. డ్రైనేజీలు, ఊర్లో డ్రింకింగ్ వాటర్ స్కీమ్‌లు... అన్నింటికీ ముఖ్యంగా, ఇక ఈ అభివృద్ధిలో ఉరవకొండను బ్రహ్మాండంగా చేస్తామన్నారు.ముఖ్యంగా కుట్టు పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తున్నా..ఉరవకొండ దగ్గర ఫస్ట్ భూసేకరణ అనేటువంటిది మొదలు పెట్టామన్నారు. మన పిల్లలు ఆణిముత్యాలు. వాళ్లని కొంచెం మనం గైడ్ చేయాలి.. అందులో ప్రభుత్వం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉంది. మన పిల్లల్ని తయారుచేసుకునేదానికి అందరం కలిసి పనిచేయాలని ఈ మెగా పేరెంట్ టీచర్ పెట్టాం.. అందరం కూర్చొని ఒక ఆలోచనతో పోతే పిల్లోడి భవిష్యత్తు, పిల్ల భవిష్యత్తు బాగుంటుదన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వజ్రకరూరు మండల కన్వీనర్ గోనుగుంట్ల నాగేంద్ర, ఉరవకొండ మార్కెట్ యార్డు చైర్మన్ విజయభాస్కర్. జనసేన మండలాధ్యక్షుడు అచ్చనాల కేశవ్, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, ఏస్ఎస్ఏ ఏపిసి శైలజ, డిఎస్పి శ్రీనివాసులు, తహసీల్దార్ జయశ్రీ, ఎంపిడిఓ శివనాగజ్యోతి, ఎంఈఓలు ఎర్రిస్వామి, తిమ్మప్ప, పాఠశాల హెడ్ మాస్టర్ స్వర్ణలత, మండల సమాఖ్య అధ్యక్షురాలు అనిత, అయా శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు, తల్లిదండ్రులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులతో మెరుగైన ఫలితాలు

విద్యార్థులతో కలిసి బోజనం చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత.

మొదటిపేజీ తరువాయి.... అందించారని ఆత్మకూరులో మల్లికార్జున ఇంటిలో ముగ్గురుపిల్లలకు రూ.39 వేలు, పి.కొత్తపల్లి ముత్యాలప్ప ఇంటిలో ఐదుగురు పిల్లలకు రూ.65 వేలు అందటం శుభపరిణామం అన్నారు. ఇలాంటి ఆత్మీయ సమావేశాలద్వార తమ పిల్లలు ఏవిధంగా చదువుతున్నారో తెలుసుకునే అవకాశం తల్లిదండ్రులకు ఉంటుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులంతా క్రమశిక్షణతో విద్యనభ్యశించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

బిసి హాస్టల్ సమస్యలపై స్పందించిన పరిటాల సునీత

వసతి గృహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఇక్కడి బిసి హాస్టల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత అక్కడ నెలకొన్న పరిస్థితులను పరిశీలిస్తూ శానిటేషన్, త్రాగునీటి సమస్యలకు తక్షణ పరిష్కార దిశగా చర్యలు చేపట్టారు. వసతిగృహంలో మంచాలు ఉన్నప్పటికీ వాటిని వినియోగించకపోవటం విద్యార్థులు కింద పడుకుంటున్నారని తెలుసుకున్నారు. ఒకే మంచంపైన కింద ఇద్దరు పడుకుని ఉండటం, అవి ఫ్యాన్‌కు తగిలేలా ఉన్నాయని వార్డెన్ ఆమెకు వివరించారు. గతంలో మంచాలు వేశామని అయితే ప్యాన్లులు తగిలి పిల్లలకు గాయాలు అవుతుండటం కారణంగా వాటిని మరో హాస్టల్‌కు తరలించినట్లు వివరించారు. శానిటేషన్, త్రాగునీటి సమస్యపై ఎంపీడీఓ, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్, పంచాయతీ కార్యదర్శితో చర్చించి సమస్యను తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, హాస్టల్ ప్రహరీగోడ వెలుపలివైపు ఉన్నటువంటి పేడ ఎరువు దిబ్బలను వెంటనే తొలగించాలన్నారు. ప్రస్తుతం వసతిగృహంలో రూ.23 లక్షల నిధులతో అభివృద్ధి పనులు జరుతుతున్నాయని వాటిలో రూ.9 లక్షలు ఉన్నాయని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూస్తామని పరిటాల సునీత వెల్లడించారు.

ఒకే బైక్‌పై ఆరుగురు ప్రయాణం వెంబడించి పట్టుకున్న పోలీసులు

హిందూపురం టౌన్ జూలై 24 ప్రభాతవార్త

ఒకే ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఆరు మంది యువకులు

ద్విచక్ర వాహనంపై సాధారణంగా ఒకరు లేదా ఇద్దరు ప్రయాణించడం సాధారణం అయితే ఆ యువకులు వాహనంపై ఆరు మంది ప్రయాణించి ప్రమాదకర ప్రయాణం చేస్తూ పోలీసులకు చిక్కారు. హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, చిలమత్తూరు ఎస్సై శ్రీధర్ లు శుక్రవారం కొడికొండ చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఒకే ద్విచక్ర వాహనంపై ఆరు మంది యువకులు ప్రయాణించడం చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. వారిని పోలీసులు ఆపగా పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించారు అయితే సిఐ,ఎస్ఐ సిబ్బంది జీపులో యువకులను వెంబడించి పట్టుకున్నారు. ఒకే ద్విచక్ర వాహనంపై ఆరు మంది ప్రయాణించడం ప్రమాదమని తెలిసి కూడా ప్రయాణించిన యువకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ జనార్ధన్, ఎస్సై శ్రీధర్ లు మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై ఇద్దరికి మించి ప్రయాణించడం చట్ట విరుద్ధమని ప్రాణాంతక ప్రయాణం కూడా అని అన్నారు. ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్త

03ATP27.qxd:03ATP27.qxd 25/07/26 10:56 PM Page 1

" సమ సమాజ స్వాప్నికుడు జాషువా "

అనంతపురం, జులై 24 ప్రభాతవార్త బ్యూరో

జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

జాషువా తన సాహిత్యం ద్వారా కుల పీడన, మతమౌఢ్యం, అస్పృశ్యత, సామాజిక దురన్యాయం లాంటి రుగ్మతలకు వ్యతిరేకంగా తన కలాన్ని, గలాన్ని వినిపించిన మహోన్నత సాహితీ శిఖరం అని వక్తలు కొనియాడారు. కవి కోకిల, కవి దిగ్గజం, మధుర శ్రీనాథ, నవయుగ కవి చక్రవర్తి, పద్మభూషణ్, డాక్టర్ మహాకవి గుర్రం జాషువా 55వ, వర్ధంతి సందర్భంగా "మహాకవి గుర్రం జాషువా సాహిత్య పీఠం" ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన గేటుకు ఎదురుగా ఉన్న మహాకవి గుర్రం జాషువా విగ్రహానికి పుష్పమాలతో ఘనంగా నివాళులర్పించారు. మహాకవి గుర్రం జాషువా సాహిత్య పీఠం ఉపాధ్యక్షుడు శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ నానీల నాగేంద్ర మాట్లాడుతూ..పేదరికం, వేదనాభరితమైన జీవితం నుండి సాహితీ శిఖరంగా ఎదిగిన జాషువా జీవితం ఎందరికో ఆదర్శమని, కుల మతాలు లేని, ఆర్థిక అసమానతలు లేని, సమ సమాజం కోసం నిరంతరం సాహిత్యాన్ని సృజించిన దార్శనికుడు జాషువా అన్నారు. తెలుగు వెలుగు సాహితి సాంస్కృతిక సేవ సంస్థ అధ్యక్షుడు టివి రెడ్డి ప్రసంగిస్తూ..ఆర్తి, ప్రతిఘటన, నిజాయితీ జాషువా సాహిత్యంలో కనిపిస్తాయి అన్నారు. ఉమర్ ఆలీషా సాహిత్య సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ జూటూరు షరీఫ్ ప్రసంగిస్తూ.. జాషువా తన పద్యాలలో అపురూపమైన పదబంధాలను ఉపయోగించి తెలుగు భాషకు సొగసులు అద్దారు అని కొనియాడారు. తెలుగు అధ్యాపకుడు డాక్టర్ పూజారి ఈరన్న మాట్లాడుతూ..జాషువా రచించిన పౌరాణిక, చారిత్రక, సాంఘిక నాటకాలలో మహిళల స్వేచ్ఛ కోరుకుంటూ, పురుషాధిక్యతలేని సమాజం ఏర్పడాలని మహిళా పక్షపాతిగా నాటకాలు రచించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర బుక్ హౌస్ సిబ్బంది పాటిల్ హరీష్, చెట్ల ప్రవీణ్, పి సాయి ప్రసాద్, డాక్టర్ ఈ. కమలాకర్, తదితరులు పాల్గొని మహాకవి గుర్రం జాషువా గారికి ఘనంగా నివాళులర్పించారు.

పొగాకు కు యువత దూరంగా ఉండాలి

అనంతపురం క్రైమ్ జులై 24 ప్రభాతవార్త

ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం ఆఫీసర్ డా. విష్ణుమూర్తి ఆధ్వర్యంలో పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం మంగళ వారి కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించారు. జిల్లా పొగాకు నియంత్రణ కార్యక్రమ సోషల్ వర్కర్ బోయ శ్రీరాములు మాట్లాడుతూ పొగాకు వ్యతిరేకంగా విద్యార్థులు జీవితంలో పొగాకు వాడమని ప్రజలలో అవగాహన కల్పిస్తామని తెలిపారు. సిగరెట్టు ఇతర పొగాకు సంబంధింత ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి విద్యార్థులకు వివరించారు. పొగాకు వాటి ఉత్పత్తులకు దూరంగా ఉంటూ క్యాన్సర్ వంటి భయానిక వ్యాధులు రాకుండా నివారించుకోవాలన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన వారందరి చేత పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వప్రైవేటు విద్యాసంస్థల పరిధిలో ఉన్న దుకాణాలలోసిగరెట్, ఇతరపొగాకు ఉత్పత్తులను అమ్మకూడదన్నారు. అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. సిగరెట్ వాడడం వలన అందులో ఉన్న నాలుగు వేల రకాల రసాయనాలు మనిషి అవయవాలపై ప్రభావం చూపించి క్యాన్సర్‌కు ముఖ్యంగా నోరు, గొంతు, ఊపిరితిత్తులు, జీర్ణాశయ, జననేంద్రియ అవయవక్యాన్సర్‌కు కారణమవుతున్నాయి. అలాగే బహిరంగ ధూమపానము చేసిన మరియు ప్రభుత్వ కార్యాలయాల పరిధిలోని 100 గజాల లోపు ఎవరైనా దుకాణాలలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జరిమానారూ:200 కూడా విధించడం జరుగుతుంది పొగాకు ఉత్పత్తులపై ఎటువంటి ప్రచారం నిర్వహించ రాదని తెలియజేశారు. ధూమపానం ప్యాసివ్ స్మోకింగ్ వలన వల్ల గర్భవతులైన మహిళలు ఆరోగ్యవంతమైన సంతానాన్ని పొందలేరని తెలియజేశారు, పర్యావరణాన్ని పొగాకు ఉత్పత్తుల వినియోగం నుండి రక్షించాలని అది అందరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ శ్రీరాములు, ఆదర్శ నర్సింగ్ కళాశాల విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలను కలిసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

అనంతపురం క్రైమ్ జూలై 24 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ ను , రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసశారు. ఇటీవల డిఎం అండ్ హెచ్ ఓ గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులను కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

నార్పల అబ్బాయి స్పోర్ట్స్ అకాడమిక్ కు ఎంపిక

ఎంపికైన విద్యార్థి

నార్పల జులై 24, ప్రభాతవార్త

నార్పల గ్రామానికి చెందిన కవి రచయిత జాతీయ తైక్వాండో ప్లేయర్ ప్రైవేట్ ఉపాధ్యాయుడు వల్లేపు వేంకట సాయినాథ్ కుమారుడు వల్లేపు మణికుమార్ స్పోర్ట్స్ అకాడమీ (వైఎస్ఆర్ కడప జిల్లా) కి సెలెక్ట్ కావడం నార్పల మండలానికి గర్వ కారణం. నార్పల మండల కేంద్రంలోని సరస్వతి విద్యామందిరంలో తొమ్మిదో తరగతి చదువుతూ..హాకీ క్రీడపై మక్కువతో గత మూడు సంవత్సరాలుగా మాజీ మిలిటరీ వెంకట్రామి రెడ్డి గారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఎన్నో టోర్నమెంట్లు లో పాల్గొని అద్వితీయమైన ప్రతిభను కనబరుస్తూ అండర్ 14 కెప్టన్ గా కూడా గత సంవత్సరం చిత్తూరు జిల్లా చంద్రగిరి లో జరిగిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో అనంతపురం జిల్లాను తృతీయ స్థానంలో నిలబెట్టాడు.. చదువులోనూ చక్కని ప్రతిభను కనబరుస్తూ ....గత నెలలో వైఎస్సార్ కడప జిల్లాలో జరిగిన స్పోర్ట్స్ అకాడమిక్ సెలెక్షన్ లో సైతం అన్ని ఈవెంట్స్ లోనూ ప్రథమ స్థానంలో నిలిచి.... స్పోర్ట్స్ అకాడమీ కి సెలెక్ట్ అయ్యాడని ... తల్లితండ్రులు సంతోషిస్తూ..తండ్రికి తగ్గ తనయుడిగా క్రీడల్లో రాష్ట్రానికి దేశానికి ప్రాతినిధ్యం వహించాలని...కోరుతూ మణికుమార్ ను మిత్రులు శ్రేయోభిలాషులు నార్పల మండల ప్రజలు అభినందించారని వేంకట సాయినాథ్ తెలిపారు.

పిల్లల భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తున్న కూటమి ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి.... ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మైలేజ్ శంకర్ సహకార సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి, సీఐ శ్రీనివాసులు, తహసిల్దార్ మనోజ్ కుమార్ ఎంపీడీవో అంజనప్ప ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,రిటైర్డ్ హెచ్ఎం లక్ష్మన్న, ఎంఈఓ లు వేమనారాయణ ,సురేష్ కుమార్, మాజీ టీడీపీ కన్వీనర్ కేశవరెడ్డి ,టీడీపీ నాయకులు సలాం ఖాన్, గెన్ బుట్టి నాగభూషణం నాయుడు, రమణ ,వెంకటనారాయణ , మణి మాల తదితరులు పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు

నార్పల జులై 24, ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యులు

నార్పల మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రథమ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 4.0 " పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు " అనే కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ కమిటీ చైర్మన్ పూజారి చైతన్య, ఎంపీటీసీ రమాదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజారి చైతన్య , రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ప్రైవేట్ సంస్థలతో పోటీపడి చదివే తత్వాన్ని కూటమి ప్రభుత్వం రూపు దిద్దుతోందన్నారు. 2025 సంవత్సరం కంటే ప్రభుత్వ పాఠశాల లో నూతన విద్యార్థి చేరికలు ఎక్కువయ్యాయన్నారు. పాఠశాల ఆవరణలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే అనత కాలంలోనే సమస్య పరిష్కారం చేస్తామ న్నారు. విద్యార్థులకు ఉత్తమ విద్య వాతావరణం కల్పిస్తూ ప్రభుత్వ పాఠశా ల రూపు రేఖలు మారుస్తున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుకి, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రసాద్, టీచర్స్ జగదీష్, సునీత, సంజప్ప, అనురాధ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యతోనే దేశప్రగతి సాధ్యం

- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గురుమూర్తి
- ఘనంగా మెగా పీటీఎం 4.0 కార్యక్రమం

పామిడి, జులై 24 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న అధ్యాపకులు నారాయణరెడ్డి

విద్యతోనే దేశప్రగతి సాధ్యం అవుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గురుమూర్తి పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం కళాశాలవైపు ఒక అడుగు అంటూ మెగా పీటీఎం 4.0 కార్యక్రమంలో బాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధ్యాపకులు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కళాశాలల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అధ్యాపకుల మధ్య సమన్వయం కోసం నిర్వహించే కార్యక్రమమే మెగా పీటీఎం 4.0 అని తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే బాధ్యత అధ్యాపకులదే అన్నారు. అధ్యాపకులు నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులను తీసుకొస్తుండటం శుభపరిణామం అంటూ అందువల్ల అధ్యాపకులు బోధిస్తున్న విద్యను క్రమశిక్షణతో ఆలకిస్తూ లక్ష్యసాధనకు కృషి చేస్తూనే ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధి, హాజరు వివరాలు, ప్రభుత్వ విద్యాపథకాలు, కళాశాలలో మౌళిక వసతులపై చర్చించి ఇంటర్మీడియట్ బోర్డు సరఫరా చేసిన సంకల్ప మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేశారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి అధ్యాపకులు రుచికరణమైన బోజనాన్ని ఆరగించారు. ఈకార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది రాజ్యలక్ష్మి, గోపి, రఫీ, రాధమ్మ, రాము, ఎన్ఎస్ఎస్ పిఓ అక్కులన్న, పిడి రామకృష్ణ, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సంకల్ప మెటీరియల్‌ను అందజేస్తున్న దృశ్యం

ఈనెల ఆఖరిలోగా పంటల భీమా చేయించుకోవాలి

మండల వ్యవసాయాధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి ఫైల్ ఫోటో

బుక్కరాయసముద్రం జూలై 24 ప్రభాతవార్త

మండలంలోని రైతులందరు ఈ నెల ఆఖరిలోగా పంటలకు భీమా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ సాగుచేసిన పంటలకు బ్యాంకులు,మీసేవ సెంటర్‌యంద్ భీమా చేయించుకోవాలన్నారు.ప్రస్తుతం నెలకొన్న సూపర్ ఎల్ నీనో (తీవ్ర వర్షాభావ) పరిస్థితులలో రైతులు ఏ పంటలు అయితే సాగుచేశారో అదే పంటకు స్వీయ ధ్రువీకరణ సాగుపత్రం సమర్పించి బ్యాంకులో,మీసేవ కేంద్రంలో వాతావరణ భీమా,ప్రధాన మంత్రి ఫసల్ భీమా కింద భీమా కొరకు నమోదుచేసుకోవాలని రైతులను కోరారు.

ప్రభుత్వ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేయాలన్నదే చంద్రబాబు ఆలోచన

దస్తావేజు లేఖరులతో కలిసి నినాదాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

మొదటిపేజీ తరువాయి.... మాజీ ఎమ్మెల్యే శిబిరాన్ని సందర్శించి దస్తావేజు లేఖరుల ఆందోళనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ పీపీపీ విధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 3 నుంచి 5 లక్షల దస్తావేజు లేఖరుల జీవనోపాధి దెబ్బతిని వారి కుటుంబాలు కష్టాలు పడాల్సి వస్తుందన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కొత్తగా ఉద్యోగాలు ఇవ్వకపోగా ఇలాంటి విధానాలతో లక్షలాది కుటుంబాల జీవనోపాధిని దెబ్బతీస్తోందని మండిపడ్డారు. రిజిస్ట్రేషన్ శాఖలో ప్రైవేటు సంస్థలు ప్రవేశిస్తే ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతుందని ప్రభుత్వం పీపీపీ విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ తరపున దస్తావేజు లేఖరుల ఆందోళనకు మద్దతునిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖరులు ఆయనకు వినతిపత్రం అందజేశారు.

తాగునీటి సమస్య రాకుండా చూడండి

గ్రామాల్లో తాగునీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

నల్లమాడ జూలై 24 ప్రభాతవార్త

నియోజకవర్గంలో ఎక్కడా ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గంలో ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలపై గ్రామీణ నీటి సరఫరా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి గ్రామంలో నీటి వనరుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎక్కడైనా నీటి కొరత తలెత్తితే వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సత్యసాయి గ్రామీణ త్రాగునీటి సరఫరా ద్వారా ప్రజలకు నీటి సరఫరా చర్యలు తీసుకోవాలని కోరారు. బుక్కపట్నం మండలం గరుగు తండా వద్ద ముదిగుబ్బ మండలం మలకవేముల సత్యసాయి పైపులైను ఆగిపోవడం వల్ల చాలా గ్రామాలకు నీరు అందడం లేదని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, మరియు సత్య సాయి త్రాగునీటి విభాగం జిల్లా ఉన్నతాధికారులు కాంట్రాక్టర్ల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. నల్లమాడ మండలంలోని రెడ్డిపల్లి పంచాయతీలో నీటి సమస్య ఉందని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా ఓడి చెరువు మండలంలోని టీకుంట్లపల్లి బసప్ప గారి పల్లి లింగాలవారిపల్లి అచ్చమీయ గారి పల్లి తదితర గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి ఉందని అక్కడ నీటి సమస్య లేకుండా తక్షణం పరిష్కారం చూడాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. కొన్ని చోట్ల త్రాగునీటి సమస్య రాకుండా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్ పార్మర్లు ఏర్పాటు చేయాలని ఆర్ డబ్లూ ఎస్ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి సూచించారు. చెడిపోయిన పైప్‌లైన్ల మరమ్మతులు, మోటార్ల నిర్వహణ, బోరువెల్ పనితీరు, ఓవర్‌హెడ్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా వంటి అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రజలకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఈ ఈ మురళి , డీఈ గంగాధర్ , ఆయా మండలాల ఆర్ డబ్ల్యూ అధికారులు జమీర్ భాష దీపిక అనిల్ కుమార్ ఓబులేసు విద్యుత్ అధికారి గౌరీ శంకర్ ,మండల కన్వీనర్ శంకర్ ,సంబంధిత ఇంజినీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్‌లో బాలికల ఉన్నత భవిష్యత్తు

- ఎడిఎఫ్ఏ అధ్యక్షులు దాదాఖలందర్
- అట్టహాసంగా రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ టోర్నీ ప్రారంభం

అనంతపురం సిటీ, జులై 24 ప్రభాతవార్త

క్రీడా కారులతో ఏడిఎఫ్ఏ ప్రతినిధులు

ఫుట్‌బాల్ ఆటలో బాలికలకు ఉన్నత భవిష్యత్తు ఉంటుందని అనంతపురం జిల్లా ఫుట్‌బాల్ అసోషియేషన్ అధ్యక్షులు దాదాఖలందర్ అన్నారు. ఆర్డిటి క్రీడా మైదానంలో శుక్రవారం రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది. రాష్ట్రంలోని 12 జిల్లాల క్రీడా కారిణీలు టోర్నమెంట్‌కు హాజరయ్యారు. టోర్నీ ప్రారంభ కార్యక్రమానికి ఎపిఎఫ్ఏ రాష్ట్ర కార్యదర్శి డేనియల్ ప్రదీప్, ఎడిఎఫ్ఏ జిల్లా అధ్యక్షులు దాదాఖలందర్, కోశాధికారి మల్లేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దాదాఖలందర్ మాట్లాడుతూ.. బాలికలు విద్యతోపాటు క్రీడల్లో కూడా భాగస్వాములు కావాలని సూచించారు. రాష్ట్ర కార్యదర్శి డేనియల్ ప్రదీప్ మాట్లాడుతూ.. క్రీడల కోసం ఆర్డిటిలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుండటం అభినందనీయమన్నారు. ప్రధానంగా బాలికల క్రీడల కోసం ఆర్డిటి చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. ఫుట్‌బాల్ అభివృద్ధి కోసం రాష్ట్ర కమిటీ అనేక సౌకర్యాలు కల్పిస్తోందని వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తొలిరోజు నిర్వహించిన మ్యాచ్‌లలో పలు జిల్లాల జట్లు మెరుగైన ప్రతిభను కనబర్చి సెమి ఫైనల్‌కు చేరారు. పలు జిల్లాల అధ్యక్షులతోపాటు కోచ్‌లు, రెఫరీలు పాల్గొన్నారు.

విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సస్పెండ్

నల్లమాడ, జూలై 24 ప్రభాతవార్త,

విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడిని ఆ శాఖ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. వివరాల్లోకెళ్తే... శ్రీ సత్య సాయి జిల్లా నల్లమాడ మండలం కురుమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రత్నరాజు గత కొన్ని రోజుల నుంచి ఆరవ తరగతి విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలో శుక్రవారం నిర్వహించ తలపెట్టిన మెగా పేరెంట్స్ మీటింగును గ్రామస్తులు అడ్డుకొని నిరసనకు దిగారు. విద్యార్థినులపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న హిందీ ఉపాధ్యాయుడిపై ఇదివరకే పాఠశాల హెచ్ఎంకు, మండల విద్యాధికారులకు ఫిర్యాదు చేశామని, వారం రోజులుగడుస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలుతీసుకోలేదని వారు ఆందోళన వ్యక్తంచేశారు. విషయంతెలుసుకున్న ఎస్ఐసతీష్, ఎఎస్ఐ సత్యనారాయణ, తమసిబ్బందితో పాఠశాలవద్దకు చేరుకొని గ్రామస్తులకు నచ్చజెప్పారు. ప్రాథమిక నివేదిక ఆధారంగా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు కురుమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయుడు రత్నరాజును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి.... తారు రహదారి నిర్మాణం నెరవేరలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రెండేళ్లలో రహదారి నిర్మాణాన్ని ప్రారంభిస్తామని చెప్పామని, నేడు ఆ హామీని కార్యరూపంలోకి తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయిస్తూ, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ రహదారి నిర్మాణాన్ని ఆరు నుంచి ఎనిమిది నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆదేశించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. రహదారి పూర్తయితే మూడు గ్రామాల ప్రజలకువిద్య, వైద్యం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, అత్యవసర సేవలు మరింత సులభమవుతాయని చెప్పారు. అదేవిధంగా 36బీ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి వ్యవసాయాన్ని సస్యశ్యామలం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుపై అప్పటి ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహించారని ఆరోపించిన ఆయన, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేస్తోందన్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను కూడా అత్యవసరంగా గుర్తించి, పది రోజుల్లో పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేసి కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముదిగుబ్బ నుండి కదిరి వరకు జాతీయ రహదారి 42 విస్తరించడానికి నిధులు మంజూరు

హిందూపురం ఎంపీ బి.కే పార్థసారథి

పెనుకొండ,జూలై 24 ప్రభాతవార్త

ఎంపీ బీకే పార్థసారథి

ముదిగుబ్బ నుండి కదిరి వరకు ఉన్న జాతీయ రహదారి 42 ను విస్తరించుటకు కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కరి రూ. 679.71 కోట్లు మంజూరు చేశారని హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కే పార్థసారథి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ముదిగుబ్బ నుండి కదిరి వరకు జాతీయ రహదారి 42 ను విస్తరించడానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర రోడ్డురవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి ని కలిసి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందని ఇందుకు కేంద్ర మంత్రి స్పందించి నిధులు మంజూరు చేసినట్లు హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి తెలిపారు. రెండు లైన్ల రహదారిగా ఉన్న రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా విస్తరించడానికి రూ.679.71 కోట్లు మంజూరు చేశారు అని ఆ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలు, అలాగే కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల నుంచి బెంగళూరు-విజయవాడ-కలకత్తా(బి కే వి) ఎక్స్‌ప్రెస్‌వే, తిరుపతి, చెన్నైలకు సులభమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయి. దీనివల్ల ప్రయాణ సమయం, సరుకు రవాణా సమయం తగ్గడంతో పాటు ట్రాఫిక్ రద్దీ తగ్గి, ప్రాంతీయ రవాణా వ్యవస్థ మరియు ఆర్థిక కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయి అని తెలిపారు ఈ ప్రాజెక్టులో 4 లేన్ల ప్రధాన రహదారి, సర్వీస్ రోడ్లు, ఒక ఫ్లైఓవర్, ఒక వెహికల్ అండర్‌పాస్ కమ్‌రోడ్ ఓవర్ బ్రిడ్జ్ ఒక ప్రధాన వంతెన నిర్మాణం ఉన్నాయి. దీంతో ప్రయాణికులు మరియు సరుకు రవాణా వాహనాలకు మరింత సురక్షితమైన, సమర్థవంతమైన ప్రయాణ సౌకర్యం కలుగుతుంది. అని తెలియజేశారు.నిధులు మంజూరు చేసినందుకు నితిన్ గడ్కరీ కి ఎంపీ బీకే పార్థసారథి కృతజ్ఞతలు తెలియజేశారు.

జిల్లాలో పండుగ

04ATP13.qxd:04ATP13.qxd 25/07/26 11:00 PM Page 1

విద్యరంగంలో విప్లవాత్మక మార్పులు : ఎమ్మెల్యే కాలవ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

డి.హిరెహాళ్ జులై 24 ప్రభాతవార్త

పేద, మధ్యతరగతి విద్యార్థుల ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహిస్తూ, సీఎం చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ మునాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పిటీఎం సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అథితిగా పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నారని ఈ అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత చదువులతో పాటు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. విద్యా ప్రగతితో పాటు విద్యార్థుల నడవడిక, వ్యక్తిత్వ వికాసం, భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకునేందుకు పేరెంట్స్-టీచర్స్ సమావేశాలు ఎంతగానో దోహదపడతాయని అలాగే తమ పిల్లలపట్ల ఉపాధ్యాయులకు ఎలాంటి అభిప్రాయం ఉందో స్పష్టంగా తెలుసుకోవడం తల్లిదండ్రులకు వీలవుతుందని, పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు ఇచ్చే పెద్ద ఆస్తి చదివేనని ఎమ్మెల్యే స్పష్టంచేశారు.ప్రభుత్వం ప్రారంభించిన "లీప్"యాప్‌ద్వారా తల్లిదండ్రులు ఇంట్లో ఉంటూనే పాఠశాలలో తమ పిల్లలచదువులు, పాఠశాలలో మోలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకం తదితరవివరాల గురించి తెలుసుకోవచ్చని ఎమ్మెల్యే వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 67లక్షల మంది విద్యార్థులకు"తల్లికి వందనం పథకంద్వారా రూ.10వేలకోట్ల ఆర్థికసహాయం అందించడం విద్యపట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఇది తల్లిదండ్రులు దృష్టిలో ఉంచుకొని తమపిల్లలకు విద్యాభివృద్ధితో బంగారు భవిష్యత్తు కల్పించాలని ఆయనతెలిపారు.డి.హిరెహాళ్ ప్రభుత్వ పాఠశాలకు (స్కూల్‌ఆఫ్‌ఎక్సలెన్స్)గా ప్రత్యేకప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యేతెలిపారు. ఈ పాఠశాలను మరింత అభివృద్ధిచేసి, విద్యార్థులకు మెరుగైన విద్యా ప్రమాణాలు చక్కటి వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.జూనియర్ కళాశాలకు కొత్త భవనాల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ తలారి సూరి, మండల పార్టీ అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్లి రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్, ఎంపీటీసీ గంగాధర, ఎంపీటీసీ మొండి మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ శ్రేణులు శ్రీరాములు, మకాసి వెంకటేశులు, మహాబలి, పెద్దమడి ఆనందరెడ్డి, బీరగొండ తిప్పేస్వామి, సెట్రూ విజయ్, తాయప్ప, దేవా, మోహన్, దురగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ప్రభుత్వ బడిని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేశాం

- ఆడపిల్లలు చదివి స్వావలంబన సాధించాలి- విద్యా వ్యవస్థ బలోపేతానికి మంత్రి లోకేష్ కృషి ఎనలేనిది

మెగా పేరెంట్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర టౌన్ జూలై 24 ప్రభాతవార్త.

కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ బడులకు స్వర్ణయుగం లాంటిదని ఎమ్మెల్యే రాజు, అన్నారు.మంత్రి లోకేష్ నాయకత్వంలో విద్యావ్యవస్థలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు.మడకశిర పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణంలో శుక్రవారం మెగా పేరెంట్‌టీచర్ మీట్(శిగిలీ)4.0 ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేరాజు, మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలను స్టేజ్ పైకి పిలిచి బహుమతులు, అందించారు.విద్యార్థులతో కలిసి భోజనంచేస్తూ వారితోముచ్చటించారు. అనంతరం జరిగినసభలో ఎమ్మెల్యేరాజు, మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ గతవైసీపీ ప్రభుత్వంలో ప్రైవేటుస్కూల్ సీటు కోసం రికమండేషన్లు వచ్చేవనీ,కానీ వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లు కావాలంటూ రికమండేషన్లు కోసం వచ్చే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇది మన ఉమ్మడి విజయమని ,రానున్న రోజుల్లో ప్రతి ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూల్స్ కుధీటుగా ఉండేలా కూటమిప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని ఉద్ఘాటించారు. ఉపాధ్యాయుల కృషితోనే ఈ మార్పుసాధ్యమైందనీ వారినివారు అభినందించారు. విద్యార్థులకు నాణ్యమైనవిద్య అందించాలనే సంకల్పంతో మంత్రిలోకేష్ చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తున్నాయనీ ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు.ఈ సమావేశంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్‌నెంబర్ శ్రీనివాస్ మూర్తి. రాష్ట్ర వకలిగ కార్పొరేషన్ లక్ష్మీనారాయణ. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, లు , విద్యా శాఖ అధికారులు , మండల కన్వీనర్లు..పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ - ఘనంగా మెగా పేరెంట్ - టీచర్స్ మీటింగ్ 4.0

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ భరద్వాజ్ .హాజరైన విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు

శ్రీ సత్యసాయి జిల్లా, జూలై 24, ప్రభాతవార్త ప్రతినిధి

ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి లోని చిన్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖిమెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ (పిటిఎం) 4.0ఖి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా పాఠశాలలో నిర్వహించిన క్రీడల్లో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ఐఎఫ్పి ప్యానెల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం వీక్షించి, ఈ కార్యక్రమం యొక్క విశిష్టతను ముఖ్య ఉద్దేశాలను తెలుసుకున్నారు. క్రీడా పోటీలలో విజేత లుగా నిలిచిన తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు కె. వెంకటరమణ అధ్యక్షతన బహుమతులు అందజేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య మంచి సౌహార్ద వాతావరణాన్ని పెంపొందించేందుకు, విద్యార్థుల సమగ్ర వికాసానికి ఈ మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. విద్యార్థుల చదువులో ఉపాధ్యాయుల పాత్ర 70 శాతం ఉంటే, మిగిలిన 30 శాతం భాగస్వామ్యం తల్లిదండ్రుల దేనని స్పష్టంచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనపథకం, ఉచితయూనిఫారాలు, పుస్తకాలు, కిట్లుఅందించడంతోపాటు పరీక్షల విధానంలోనూ ఆధునిక మార్పులు తీసుకువచ్చామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువుల తోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, 10వ తరగతి లేదా ఇంటర్మీడియట్‌తో చదువు ఆపకుండా ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి ఉన్నత రంగాలు, కెరీర్ మార్గాలపై దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు.ఉపాధ్యాయులు కేవలం ప్రతిభావంతులైన కొద్దిమందివిద్యార్థులకే పరిమితంకాకుండా, తరగతిలోని ప్రతివిద్యార్థిని సొంతపిల్లలగా భావించి ప్రోత్సహించాలన్నారు. డ్రగ్స్ అలవాట్లకు, చెడు సావాసాలకు విద్యార్థులు దూరంగాఉండాలని స్పష్టంచేశారు. ఎవరైనా ప్రేరేపిస్తే వెంటనే ఉపాధ్యాయులకు లేదా ఈగిల్ టీమ్, పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అనంతరం తల్లిదండ్రులు, విద్యార్థులకు "దొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" అందించారు. ఈ కార్యక్రమం లో మెప్మా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు,ఈగిల్ ఎస్ఐ హరి, పుట్టపర్తి తహసీల్దార్ సంహిత ,ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నీట్ అక్రమాలపై కేంద్రం వెంటనే స్పందించాలి

- విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

- వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి న్యాయవాది పేరూరు నాగిరెడ్డి

అనంతపురం, జూలై 24 (ప్రభాతవార్త బ్యూరో)

పేరూరు నాగిరెడ్డి

దేశవ్యాప్తంగా నీట్ (వినినిగి) పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అక్రమాలపై విద్యార్థులు వ్యక్తం చేస్తున్న ఆందోళనల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, న్యాయవాది పేరూరు నాగిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతున్న నేపథ్యంలో వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. లక్షలాది మంది విద్యార్థులు రోడ్లపైకి వచ్చి తమ నిరసనను తెలియజేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వారితో చర్చలు జరపకపోవడం విచారకరమని విమర్శించారు. ఆందోళనల సందర్భంగా పలువురు విద్యార్థులు గాయపడడం, ప్రాణనష్టం సంభవించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించకపోవడం శోచనీయమన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఎలాంటి రాజీ పడకుండా దేశవ్యాప్తంగా జరిగే ప్రవేశ పరీక్షలను పూర్తిస్థాయి పారదర్శకతతో, అక్రమాలకు తావులేకుండా నిర్వహించే విధంగా కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల నిరసనలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే దేశవ్యాప్తంగా యువత, విద్యార్థి లోకం ఆగ్రహానికి ప్రభుత్వాలు గురికాక తప్పదని హెచ్చరిస్తూ, పరిస్థితులు మరింత ఉద్రిక్తం కాకముందే ప్రభుత్వాలు మేల్కొని విద్యార్థులకు భరోసా కల్పించాలని పేరూరు నాగిరెడ్డి సూచించారు.

విద్యార్థుల భవిష్యత్తే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్

గాండ్లపెంట జులై 24 ప్రభాతవార్త

గాండ్లపెంట మండలంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు ..గౌ. శ్రీ కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని నూతనంగా నిర్మించిన పాఠశాల ప్రహరీ గోడను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉత్తమ మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తోందని, యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కార్యక్రమం వంటి పథకాలతో ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై ఎమ్మెల్యే విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు ప్రతి విద్యార్థికి ఖిఅమ్మవడిఖి అందిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి వేలాది కుటుంబాలను నిరాశపరిచిన ప్రభుత్వం వైఎస్సార్‌సీపీదేనని అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైన వారు ఇప్పుడు విద్య గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు.గౌరవ విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారి నాయకత్వంలో ప్రభుత్వ విద్యారంగంలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా నిలుస్తున్నాయని తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ విద్యకు నేడు కొత్త ఊపిరి లభించిందని అన్నారు."మా ప్రభుత్వం ప్రచార రాజకీయాలు చేయదు... ప్రజలకు ఉపయోగపడే పనులే చేస్తుంది. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును బలోపేతం చేయడమే మా ధ్యేయం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ , సభ్యులు , కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం -ఎమ్మెల్యే దగ్గుపాటి..

ప్రజల నుండి వినతిపత్రం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం క్రైమ్ జూలై 24 ప్రభాతవార్త

ప్రజల నుంచి వచ్చిన వినతులను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 51వ ప్రజా దర్బార్లో ఆయన ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, రెవెన్యూ, విద్యుత్, పింఛన్లు, గృహాలు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిని పరిశీలించిన ఆయన, సంబంధిత శాఖల అధికారులకు పంపించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా దర్బార్ ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేసే అవకాశం కలుగుతోందన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు స్పందించి, ప్రతి అర్జీపై నిర్దిష్ట గడువులో చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

ప్రవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- విద్యారంగంలో పలు కీలక సంస్కరణలను అమలు

- ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

సమావేశంలో మాట్లడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం జూలై 24 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలను ప్రవేటు విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం విద్యారంగంలో పలు కీలక సంస్కరణలను అమలు చేస్తు,డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం ద్వారా విద్యార్తులకు నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ అన్నారు.శుక్రవారం బుక్కరాయసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశానికి ముఖ్యఅథితులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి వారితోపాటు ఆర్టీసీ రీజనల్ చైర్మన్(టిడిపి జిల్లా అధ్యక్షులు) పూల నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ తల్లికి వందనం పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి రూ.15వేల ఆర్థిక సహాయం అందించడం సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్ ద్వారా నాణ్యమైన యూనిఫాంలు,అవసరమైన విద్యా సామాగ్రిని అందించడం జరిగిందన్నారు.విద్యార్థుల సంక్షేమానికి వారి బవిష్యత్ నిర్మాణానికి బలమైన పునాది వేస్తున్నామన్నారు.లీఫ్ యాప్‌ను తీసుకొచ్చింది విద్యార్తుల హాజరుతోపాటి ఇతర సమాచారాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు చేరవేస్తామన్నారు.అనంతరం తల్లిదండ్రులు,విద్యార్థులు ఉపాధ్యాయులతో కలసి పాఠశాలవరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు.విద్యార్థులు ఏర్పాటుచేసిన లైబ్రరీ,స్పోర్ట్స్,వొకేషనల్ స్టెమ్ ల్యాబ్,ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ స్టాల్స్‌లను సందర్శించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపీపీ దాసరి సునీత,సింగిల్ విండో అధ్యక్షులు కేశన్న, శింగనమల మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ శైలజ, ఎంపిడివొ సాల్మన్,నాయకులు రామలింగారెడ్డి, రవీంద్ర,పర్వతనేని శ్రీధర్‌బాబు,శ్రీరామిరెడ్డి,మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ,టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ,బుల్లే నారాయణస్వామి, ఎస్కె వెంకటేష్, చెదుళ్ళ నారాయణస్వామి,వివిధ శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుందర, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న శ్రావణీశ్రీ

పిల్లల భవిష్యత్‌కు మెగా పీటీఎం బలమైన వేదిక

- పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందిస్తున్న కూటమి ప్రభుత్వం

- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి నగదు ప్రోత్సాహకాన్ని బహుమతి అందజేస్తున్న దృశ్యం

సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు, విద్యార్థులు

కళ్యాణదుర్గం, జూలై 24 ప్రభాతవార్త :

విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతా యని, ఆ లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం మెగా పీటీఎం-4.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. పేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి విద్యతో పాటు కార్పొరేట్ స్థాయి సౌకర్యాలను అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మెగా పీటీఎం-4.0లో భాగంగా కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన పేరెంట్స్-టీచర్స్ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంత్‌బాబు, డీఎస్పీ రవిబాబు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్లలక్ష్మిదేవి రమేష్, ఎంఈఓబాబు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ రమేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల కు పాఠ్యాంశాలతో పాటు మంచి నడవడిక, సమయపాలన, క్రమశిక్షణవంటి విలువలను ఉపాధ్యాయులు అలవర్చాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు పిల్లలను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచి, వారి చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. పిల్లలతో ప్రతిరోజూ కొంత సమయం గడిపి వారి విద్యా పురోగతిని తెలుసుకోవడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఖితల్లికి వందనంఖి పథకంద్వారా రాష్ట్రవ్యాప్తంగా 42,70,802 మంది తల్లుల ఖాతాల్లో రూ.10,120.78 కోట్లు జమ చేయగా, 67,47,190మంది విద్యార్థులు లబ్ధి పొందారని తెలిపారు. ఇప్పటికే 95 శాతానికి పైగా అర్హులైన తల్లుల ఖాతాల్లో నగదు జమ అయిందని, మిగిలిన వారికి వచ్చే నెలలోగా అందజేస్తామని వెల్లడించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 9వ, 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల ప్రయాణ సౌకర్యం కోసం ఎస్సార్సీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.4 కోట్ల వ్యయంతో 6,500 సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. కళ్యాణదుర్గం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఇటీవల నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రశంసలు అందుకోవడం ఈ పాఠశాలకు గర్వకారణమని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం పదో తరగతిలో 500 మార్కులు సాధించిన ఏడుగురు ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా సన్మానించి, ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. అలాగే పాఠశాలలో నిర్మాణంలో నిలిచిపోయిన ప్రహారీ గోడ పనులను ఆగస్టు 15 నాటికి పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. మెగా పీటీఎం సందర్భంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, ప్రవర్తన, అభ్యాస నైపుణ్యాలపై వివరాలు తెలియజేయగా, తల్లిదండ్రులు కూడా పలు సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల-ఇంటి మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని సమావేశంలో పలువురు అభిప్రాయపడ్డారు.

జాతీయ వాతావరణ మార్పు నిర్వహణ అవార్డు అందుకున్న యాక్షన్ ఫ్రాటర్నా-ఎకాలజీ సెంటర్

అనంతపురం, జూలై 24 ప్రభాతవార్త బ్యూరో

బెంగళూరులో అవార్డు అందుకున్న ఏఎఫ్ ఎకాలజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మల్లారెడ్డి

అనంతపురానికి చెందిన అక్షన్ ఫ్రాటెర్నా-ఎకాలజీ సెంటర్ (ఏఎఫ్-ఈసీ)కు ఐక్యరాజ్య సమితి గ్లోబల్ కాంపాక్ట్ నెట్‌వర్క్ ఇండియా, ఫెడరేషన్ ఆఫ్ కర్ణాటక ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌కేసీసీఐ) సంయుక్తంగా ప్రతిష్ఠాత్మక "ఎక్సలెన్స్ ఇన్ కార్బన్ మిటిగేషన్ అండ్ క్లైమేట్ చేంజ్ మేనేజ్‌మెంట్ అవార్డు" ను ప్రధానం చేశాయి. బెంగళూరులో గురువారం జరిగిన ఎఫ్‌కేసీసీఐ గ్లోబల్ సిఎస్ఆర్ అండ్ సస్టైనబులిటీ సమ్మిట్-2026లో ఈ అవార్డును అందజేశారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్), సుస్థిరఅభివృద్ధి కార్యక్రమాలను ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీజీలు)కు అనుగుణంగా అమలు చేసి సమాజంపై విశేష ప్రభావం చూపిన సంస్థలను గుర్తించి ఈఅవార్డులను ప్రదానంచేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ సమ్మిట్‌ను ప్రారంభించగా, అవార్డుల ప్రధానోత్సవంలో దావణగెరె లోక్‌సభ సభ్యురాలు డాక్టర్ ప్రభా మల్లికార్జున్, ఎఫ్‌కేసీసీఐ అధ్యక్షురాలు ఉమా రెడ్డిలు ఏఎఫ్-ఈసీకి అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభా మల్లికార్జున్, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో ఏఎఫ్-ఈసీ చేస్తున్న కృషిని అభినందిస్తూ, ఆ సంస్థ అనుభవాలను ఇతర రైతులు కూడా ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు. ఏఎఫ్-ఈసీ డైరెక్టర్ వై.వి.మల్లారెడ్డి, సంస్థ బృంద సభ్యులతో కలిసి ఈ అవార్డును అందుకున్నారు. అనంతపురం జిల్లాలోని 300 గ్రామాల్లో వాతావ